05ATP18_05ATP18.qxd 18-09-2025 PM 11:10 Page 1



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

- మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ




ఆర్టీసి బస్టాండ్‌లో శుభ్రం చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచుదామని మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ పేర్కొన్నారు. "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమంలో భాగంగా గురువారం 2వ రోజు పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మున్సిపల్ కమీషనర్ ప్రారంభించారు. ఇందులో భాగంగా రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్, పుట్లూరు రోడ్డు, శ్రీగాయత్రిదేవి ఆలయం, ప్రకాశం మున్సిపల్ హై స్కూల్ తదితర ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సామూహిక స్వచ్ఛతా కార్యాచరణ చేపట్టారు. పుట్లూరు రోడ్డు వద్ద వర్షపు నీరు నిల్వ లేకుండా చేసేందుకు కాలువలో పూడిక తీసి శుభ్రపరిచారు. శ్రీగాయత్రిదేవి ఆలయంలో, ప్రకాశం మున్సిపల్ హై స్కూల్ పరిసరాల్లో రహదారులను శుభ్రపరిచి పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించారు. ఇందులో భాగంగా స్థానిక మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు కలిసికట్టుగా శ్రమించారు. కమీషనర్ స్వచ్ఛత, నీటి సంరక్షణ, డ్రైన్లు నిర్వహణ వంటి అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని కమీషనర్ తెలియచేశారు.

## ఆలయం హుండీ లెక్కింపు

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన శాశ్వత హుండీని గురువారం లెక్కించారు. అనంత పురం డివి జన్ దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వన్నూరుస్వామి, ఆలయ ఇఒ సి.రామాంజ నేయులు పర్య వేక్షణలో హుండీని లెక్కించారు. స్వామివారికి కానుకల రూపంలో సమర్పించిన హుండీని లెక్కించగా మొత్తం 6,64,995 రూపాయల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్ నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథ్‌రెడ్డి, అర్చకులు, సేవాకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

**యాడికి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

మండలంలోని రాయలచెరువు గ్రామంలో గురువారం నాపెడ్ సంస్థ, యాడికి మండల రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళ రైతులు చిన్న సన్న కారు రైతులు పాల్గొని ఉత్పత్తి దారుల నుండి పలు సమస్యలకు సమాధానాలు రాబట్టారు. కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద 10వేల రైతు ఉత్పత్తి సంస్థలు నిర్వహిస్తున్నారనీ, ఇందులో యాడికి మండలం వుండటం ఆనందదాయక మన్నారు. ఇలాంటి సంస్థలు రైతులకు పంట కొనుగోలులో ముఖ్యపాత్ర వహిస్తున్నాయనీ ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా పంటను రైతులే విక్రయించే వెసులుబాటు వుండడం విశేషమన్నారు. తూకాలల్లో ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చూస్తారన్నారు. ఒకసారి 1100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే సంస్థ వారు జరిపే అమ్మకాలు టార్పాలిన్, స్ప్రేయర్స్, ఫర్టిలైజర్, పెస్టీసైడ్, సీడ్స్ ఇలాంటి రైతులకు కావాల్సిన ఇన్పుట్ మార్కెటింగ్‌లో రాయితీ కల్పిస్తారని ఈ సమాచారం ప్రతి రైతు అవగాహన కల్పించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం చంద్రశేఖర్, సంస్థ రీజినల్ మేనేజర్ లక్ష్మినారాయణ, మౌలాలి, సంస్థ బోర్డ్ మెంబర్స్, సిఇఒ సుజాత, రైతులు పాల్గొన్నారు.

## పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరంన



పశువులను పరిశీలిస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్తక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 47 పశువులకు ఉచితంగా వైద్యంతో పాటు, పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పశుగణాభివృద్ధి సంస్థ ఈఒ మాట్లాడుతూ మన జిల్లాలో పశువులకు 90 శాతం ఖచ్చితంగా పుట్టే లింగ నిర్ధారిత వీర్యం ఉచితంగా అందుబాటులో వుందన్నారు. లింగ నిర్ధారిత వీర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ ఈఒ వెంకటేష్, ఏడి ఖాదిర్‌బాష, తాడిపత్రి వైద్యులు పద్మనాభం, శింగనమల వైద్యులు శ్రీకాంత్, పశుగణాభివృద్ధి సంస్థ ఎం.సుబ్బారెడ్డి, విజయలక్ష్మి, పశు వైద్య సిబ్బంది, కొనఉప్పలపాడు సర్పంచు రామలక్ష్మమ్మ, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె జన్మదిన వేడుకలకు భారీగా తరలిన అభిమానులు



పల్లె రఘునాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**అమడగూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలకు అమడగూరు మండలం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం భారీ ఎత్తున తరలివెళ్లారు. ఇందులో భాగంగా మండల కన్వీనర్, మాజీ కన్వీనర్లు, మాజీ జెడ్‌పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు బూత్ కన్వీనర్లు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ శాఖల అధికారులు పెద్దఎత్తున తరలివెళ్లి మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందచేసి గజమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుల బందోబస్తు ఖర్చు వసూలు చేయకుంటే అడ్డుకుంటాం

- మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

పోలీసుల బందోబస్తు ఏర్పాటుకు అయ్యే ఖర్చు కేతిరెడ్డి పెద్దారెడ్డి నుండి వసూలు చేయకుండా ఎలా తిరగనిస్తున్నారని పోలీసులను మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. బందోబస్త్ ఖర్చు వసూలు చేయాలని సుప్రీంకోర్టు ఆర్డర్స్‌లో క్లియర్‌గా వుందన్నారు. పోలీసులు బందోబస్తు ఖర్చులు పెద్దారెడ్డి నుండి వసూలు చేయకుండా వుంటే ఖచ్చితంగా అడ్డుకుంటానని జె.సి హెచ్చరించారు. దీంతో ఉద్రిక్తతల మధ్య పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లొద్దని పోలీసులు ఆంక్షలు విధించారు.

## పీహెచ్సీ సెంటర్ ఆకస్మిక తనిఖీ




రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్య అధికారి పై రోజా బేగం.

**నల్లచెరువు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎం అగ్రహారం పీహెచ్సీ లో ఏర్పాటు చేసిన స్వస్థనారి స్వసక్త పరివారం అభయాన్ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పై రోజా బేగం తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఓపి రిజిస్టర్ కిశోర బాలికల పరీక్షల రిజిస్టర్ వ్యాధినిరోధక టీకాల రిజిస్టర్ క్యాన్సర్ స్క్రీనింగ్ బిపి షుగర్ సంబంధిత రిజిస్టర్ లను తనిఖీ చేశారు అదేవిధంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటుచేసిన పోషకాహార పదార్థాలను కూడా పరిశీలించారు ఈ కార్యక్రమంలో కదిరి డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నాగేంద్ర, వైద్యాధికారులు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ కల్పన,పుట్టపర్తి సిహెచ్‌ఓ వన్నప్ప,సిహెచ్‌ఓ రామచంద్ర రెడ్డి, సూపర్వైజర్స్ సుధాకర్,రెడ్డమ్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ, ఏఎన్ఎంలు,హెచ్ పిలు,అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తల పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి స్టేట్ అడ్మిన్ హెడ్‌గా ఆలూరు సాంబశివారెడ్డి



కేక్‌కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి శ్రేణులు

**శింగనమల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి స్టేట్ అడ్మిన్ హెడ్‌గా ఆలూరు సాంబశివారెడ్డి నియమకం కావడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో పుట్టి రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు వెస్ట్ నర్సాపురం సర్పంచు వెంకటరాముడు, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, ఎల్.నాగరాజు, నాగవర్ధన్‌రెడ్డి, జెల్లి శ్రీనివాసులు, బెస్త ప్రసాద్, జగన్‌మోహన్‌రెడ్డి, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, చింటు, నవీన్‌కుమార్, మహబూబ్‌బాషా, చంద్రమౌళి, సాయి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ వినోద్ కుమార్ సేవలు ఎనలేనివి

**- బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు**



గతంలో పనిచేసిన కలెక్టర్‌కు వీడ్కోలు

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కలెక్టర్ గా డాక్టర్ వినోద్ కుమార్ సేవలు ఎనలేనివని వక్తలు పేర్కొన్నారు. గురువారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో అనంతపురం జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్‌ఓ ఏ.మలోల, ఎఫ్ఎస్‌ఓ జి.రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ తన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన జిల్లా కలెక్టర్ తో ఉన్న అనుబంధంను గుర్తుచేసుకున్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం జీవితంలో మరచిపోలేనిదన్నారు. ఇక్కడ పనిచేసిన సమయంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్‌ఓ, ఆర్డీఓలు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి, పలువురు జిల్లా అధికారులు బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ దంపతులకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్‌ఓలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, మల్లికార్జునరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఆర్‌ఓ బాలకొండయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్‌ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి నాగమణి, హౌసింగ్ పిడి శైలజ, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డీపీఓ నాగరాజునాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిఓ అరుణకుమారి, డిస్టిక్ మిషన్ వాత్సల్య మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్‌ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, రియాజుద్దీన్, తహసీల్దార్ హరికుమార్, పలువురు తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**శింగనమల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసుల్ చంద్రమోహన్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు శింగనమలలో 29వ రేషన్‌షాపులో స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్.శంకర్‌నారాయణ, జడేజా, విఆర్‌ఓ తాతయ్య, డీలర్ శివ, శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

**బండమీదపల్లిలో..** మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క ఆయల రమణయాదవ్, రామన్న యాదవ్, డీలర్ చెన్నయ్య, ప్రతాప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ నివేశ స్థలాలు ఇవ్వాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ



పేదలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ

**కదిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

అర్హులైన పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయాలని సత్యసాయి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి పంచాయితీలో గత నాలుగు నెలల నుంచి ఇండ్ల స్థలాలకై ప్రభుత్వ స్థలంలో గుడిసెలువేసుకున్న పేదలందరికీ నివేశ స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ తరుపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ..ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలంరదికీ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలపై మాట్లాడక పోవడం శోచనీయమన్నారు. కదిరి రూరల్‌మండలంలోని కుమ్మరవాండ్లపల్లి, సర్వే నెంబర్ 720లో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, డివిజన్ నాయకులు జగన్‌మోహన్; సాంబశివ, రామ్మోహన్, బాబ్‌జాన్, సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె జన్మదిన వేడుకలు



పల్లె జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న టిడిపి నాయకులు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నల్లమాడ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి 73వ జన్మదిన వేడుకలను గురువారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో 73 కేజీల కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు పెద్దప్పయ్య నాయుడు ఆధ్వర్యంలో స్థానిక 30 పడగల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి ప్రజా సంక్షేమం కోసం పరితపించే నాయకుడని వారు కొనియాడారు. అధికారం ఉన్నా లేకపోయినా పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చీఫ్ విప్, మంత్రిగా పనిచేసిన ఘనత మన పల్లె రఘునాథ్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, బుట్టి నాగభూషణం నాయుడు, దుద్దుకుంట గన్ రెడ్డి,గుండ్ర శివారెడ్డి, పెద్దప్పయ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ గంగులప్ప నాయుడు, డీలర్లు శంకర, రంగరాజు, నాగరాజు, వెంకట్రాంరెడ్డి,శివప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నరసింహులు, బయారెడ్డీ, శ్రీనాథ్ రెడ్డి, వార్డు మెంబర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఛలో మెడికల్ కళాశాల కార్యక్రమం విజయవంతం చేయండి

- వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి విద్యార్థి సంఘం నాయకులు

**కదిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను నిరసిస్తూ నేడు శుక్రవారం చేపట్టే ఛలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ విద్యా విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఆ పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ పరం చేయనున్న మెడికల్ కళాశాలను సందర్శించి నేడు నిరసన వ్యక్తం చేయనున్నామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతి పార్లమెంట్, నియోజకవర్గంలో వైద్య విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలన్న ఉన్నతమైన ఆలోచనతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆమోదిస్తే ఏడు కళాశాలలు పూర్తి చేసి, 10 కళాశాలలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే కొనసాగిస్తే జగన్‌కు మంచి పేరు వస్తున్న అక్కసుతో మెడికల్ కళాశాలలను 15 నెలల నుంచి మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకురాకుండా నిర్మాణ పనులను ఆపేయాలని, ఏపిఎంఎస్, ఐడిసికి లేఖరాయడం, కూటమి సర్కారు దుర్మార్గానికి నిదర్శనమన్నారు. కావున నేడు చేపట్టే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో ఫయాజ్, ఇర్ఫాన్, రమేష్ యాదవ్, బాబాలు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆ పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

← వైఎస్ జగన్‌ను కలిసిన లబ్బే రాఘవ

## కొత్త పెన్నా బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేత

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

తాడిపత్రిలోని అశోక్‌పిల్లర్ నుండి కొత్త పెన్నా బ్రిడ్జి మీదుగా గుత్తి, చుక్కలూరు, నంద్యాలకు వెళ్లే మార్గాన్ని అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. బ్రిడ్జికి మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వాహనాలు నంద్యాల రోడ్డు నుండి సజ్జలదిన్నె బ్రిడ్జి, గ్రానైట్ ఫ్యాక్టరీల రోడ్డు మార్గంలో వెళ్లాలని అధికారులు సూచించారు.

## ప్రజల ఆరాధ్యుడు పల్లె

- అట్టహాసంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు



ఓడిసిలో కేక్ కోస్తున్న నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల ఆరాధ్యుడు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని పలువురు టిడిపి నాయకులు ప్రశంసించారు. పల్లె రఘునాథరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని కొండకమర్ల, మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయాల్లో , ఉపాధి హామీ పథకం సిబ్బంది ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కోసి పల్లె జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముళ్లు అట్టహాసంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు అనంతపురంలోని పల్లె నివాసానికి, పుట్టపర్తి టిడిపి కార్యాలయానికి టిడిపి శ్రేణులు భారీ తరలి వెళ్లారు. పల్లెను కలసిన తెలుగు తమ్ముళ్లు శుభాకాంక్షలు తెలిపిన పోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా ఆలయాల్లో పల్లె రఘునాథరెడ్డి పేరిట అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఓడిసి పార్టీ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ....పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా మాకు అండగా పల్లె రఘునాథరెడ్డి ఉన్నాడన్న అండతో ధైర్యంతో జీవిస్తున్నారన్నారు. యాక్సిడెంట్ అయినా, ఇల్లు కాలిపోయినా, ఆసుపత్రిలో ఉన్నా, మృతి చెందినా బంధువుల కంటే ముందుగా పల్లె రఘునాథరెడ్డి వచ్చి వారి కష్టాల్లో పాలు పంచుకునే వ్యక్తి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. నల్లమాడ, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది పల్లె హయాంలోనే జరిగిందన్నారు. ఎక్కడ చూసినా పల్లె చేసిన అభివృద్ధి పనులే కన్పిస్తున్నాయన్నారు. బాలాజీ విద్యా సంస్థల ద్వారా ఎంతో మంది పేద పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నారని, వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. ఆయన పట్టుదల, కృషి, అంకితభావం వల్లే రాజకీయాల్లో ఆజాత శత్రువుగా పేరుగాంచి సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతున్నారన్నారు. పుట్టపర్తి అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని భగవంతుడిని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన



పోస్టర్లను విడుదల చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది

**కదిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు గురువారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి జడ్పి పాఠశాలలో విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనజాగృతి సంస్థ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి ఎలా వాపిస్తుంది, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా కలిసి జీవించాలన్న దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ్‌గోపాల్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు శైలజా, నీరజ, చారి, అశ్వనీలు పాల్గొన్నారు.

## యూరియా సమస్య పరిష్కరించాలి



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు

**కదిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా యూరియా సమస్యను పరిష్కరించాలని సత్యసాయి జిల్లా సిపిఎం కార్యదర్శి రామకృష్ణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాల పల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. గురువారం ఎపి రైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు మురళీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా యూరియా సమస్యపై రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్‌బికె కేంద్రాలకు రైతులు పాస్‌పుస్తకాలు తీసుకుని వె ళ్తే ఎ న్ని ఎకరాలు ఉన్నా ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారన్నారు. ప్రైవేట్ దుకాణాల్లో విక్రయించాలంటే ఇతరాత్ర ఎరువులను విక్రయిస్తే తప్పా యూరియా ఇవ్వమని ఖరాకండిగా చెబుతూ యూరియా అధిక ధరలకు అమ్ముతు రైతు శ్రమను దోపిడి చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి యూరియా కొరతను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు జిఎల్.నరసింహులు, సాంబశివ, బాబ్‌జాన్, ఉదయ్‌కుమార్, రఫి, జగన్‌మోహన్‌లు పాల్గొన్నారు.

## మేకల చెరువు, మరికొమ్మదిన్నె గ్రామాల్లో యూరియా పంపిణీ



యూరియాను పంపిణీ చేస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

నంబులపూలకుంట మండలంలోని మేకల చెరువు, మరికొమ్మదిన్నె గ్రామంలో రైతు సేవా కేంద్రంల వద్ద మండల తాసిల్దార్ దేవేందర్ నాయక్, వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది సహకారంతో రెండు గ్రామాలలో కలిపి 25.2 మెట్రిక్క్ టన్స్ (560బస్తాలు) యూరియాను 280 మంది రైతులకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ విచ్చేసి ఈ సందర్భంగా రైతులకు నానో యూరియా అవగాహనపై వ్యవసాయ అధికారి సమక్షంలో రైతులకు పలు సూచనలు అందించారు. మరికొమ్మదిన్నెలక్ష రైతు సేవా కేంద్రంలో కేపీ అంజనప్పనాయుడు మాట్లాడుతూ.. మండలంలో యూరియా ఎక్కడ కొదవ లేకుండా సమయానికి 150 మెట్రిక్ టన్నుల యూరియా తెప్పించి రైతులకు సరపర చేసినందుకు వ్యవసాయ అధికారికి ధన్యవాదాలు తెలిపారు. మండల వ్యాప్తంగా యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది నరసింహారెడ్డి, కార్తీక్, మరియు సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 18-09-2025 PM 10:19 Page 1



## రాష్ట్ర ఏపిఐఐసి కార్పోరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన తెలుగుదేశం నాయకులు



రాష్ట్ర ఏపిఐఐసి కార్పోరేషన్ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్ర ఏపి ఐఐసి కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన రామకృష్ణను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి నిబద్ధతతో పని చేశారని, నిత్యం ప్రజల్లో ఉండి సేవలు అందించిన రామకృష్ణను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్.రాజు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సాకారంతో రొళ్ల కొండ రామకృష్ణను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేయడంతోపాటు శుభాకాంక్షలు తెలియజేశారు. అగళి మ ఒడలం తెలుగుదేశం పార్టీ నాయకులు వీరిని ఘననంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఈరన్న, రొళ్ల మండల సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, రొళ్ల మండల సీనియర్ టిడిపి నాయకులు ఆనంద్, అగళి మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాజన్న, మండల నాయకులు ఎటిఎం కరియన్న, హెచ్‌పి గ్యాస్ కరియన్న, డీలర్ బసవరాజుగౌడ్, డీలర్ షషికుమార్, మండల దళిత నాయకులు డీలర్ సిగనాగప్ప తదితరులు పాల్గొని సన్మానించారు.

## ఉన్నతంగా చదివి ఉన్నతస్థాయికి వెళ్లాలి

**- తహాశీల్దారు సుబ్బారావు**

**అగళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



తహాశీల్దారు ఎంఇఓ మేనేజర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కేజీఏ గుప్తా కళాశాలలో బుధవారం జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి తాసిల్దార్ సుబ్బారావు ఎంఈఓ కృష్ణమూర్తి రాజు కర్ణాటక బ్యాంక్ మేనేజర్ భువనచంద్ర ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు. కష్టంతో కాక ఇష్టపడి చదవాలని కేజీ ఏ గుప్తా కళాశాలకు జిల్లాలోనే మంచి పేరు ఉందని తక్కువ ఫీజులతో విద్యను బోధిస్తున్నారని 1997వ సంవత్సరంలోనే మారుమూల ప్రాంతమైన అగళి లో దివంగత గుప్తా గారు కళాశాల స్థాపించి పేదలకు విద్యను అందించారని వారి సేవలను కొనియాడుతూ అదే వరవరనీ కొనసాగించాలని ముఖ్య అతిథులుగా వచ్చిన వక్తలు కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవాధ్యక్షులు కల్లప్ప కార్యదర్శి శ్రీనివాస్ కరస్పాండెంట్ హనుమంతరాయప్ప కోఆర్డినేటర్ శివప్ప ప్రిన్సిపాల్ రఘురాం హెచ్‌ఎంవి భద్రప్ప సత్యప్ప తదితరులు హాజరయ్యారు.

## దూపంపల్లి గ్రామంలో స్వస్తనారి సశ్వక్త్ పరివార్

**బుక్కపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య అధికారులు, సిబ్బంది

మండల పరిధి లోని దూపంపల్లి గ్రామంలో గురువారం డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమను నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా వచ్చి ఏఎన్ సి, పి ఎన్ సి, 18 సంవత్సరాల పైబడి స్త్రీలకు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం వివరించారు. ఎం ఎల్ హెచ్ పి సుమలత మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి స్త్రీలకు బిపి,షుగర్, రొమ్ము గడ్డలు గైనిక్ సమస్యలకు మరియు నోటి సమస్యలకు క్యాన్సర్ పరీక్షలు క్షేత్రస్థాయిలో ఉచిత శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశం మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. స్త్రీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది అనే నినాదంతో దూపంపల్లి పల్లి గ్రామ పరిధిలోని ప్రతి మహిళ కూడా వచ్చి ఆరోగ్యం పై అవగాహన తెచ్చుకొని ఇక్కడ జరిగే పరీక్షలను పొందాలని దాని ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సురేష్, ఎం ఎల్ హెచ్ పీ సుమలత, ఏఎన్ఎం సాలమ్మ, ఆశ వర్కర్లు చిన్ని ,లక్ష్మీదేవి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె రఘునాథ రెడ్డి జన్మదిన వేడుకలు..




కేక్ కట్ చేస్తున్న అధ్యాపక బృందం

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

బాలాజీ విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను ధర్మవరం శ్రీనివాస జూనియర్ మరియు డిగ్రీ కళాశాల యందు కళాశాల ప్రిన్సిపల్ ముసలి రెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం తో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థుల తో కలిసి కేకు కట్ చేసి అందరికీ స్వీట్ మంచి పెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలాజీ విద్యాసంస్థలు స్థాపించి జూనియర్,డిగ్రీ,పీజీ, కళాశాల నిర్వహణలో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి ఆ విద్యాసంస్థలలో అనేకమంది ఉపాధ్యాయులుగా, అవకాశం కల్పించి సంస్థలో అనేక కార్మికులకు ఉపాధి కల్పించి పలు కుటుంబాలకు ఆసరాగా నిలిచిన గొప్ప మహనీయుడిని కొనియాడారు. అంతేకాకుండా శాసనసభ్యులుగా పలుమార్లు ఎంపికై మంత్రిగా అనేక సార్లు కీలక బాధ్యతలు నిర్వర్తించి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు దగ్గర గుర్తింపు పొంది రాజకీయంగా తన దైన శైలిలో ముద్ర వేసుకుని గుర్తింపు తెచ్చుకున్న నాయకుడిని తెలియజేశారు.

## గుత్తిలో విఆర్‌ఏల ధర్నా

**గుత్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



విఆర్‌ఏలు ధర్నా చేస్తున్న దృశ్యం

స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ విఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, నారాయణస్వామి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల పలు సమస్యలు పరిష్కరించాలి..



తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న వీఆర్‌ఏ లు దృశ్యం

**కొత్తచెరువు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

గ్రామ రెవెన్యూ సహాయకుల పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఏపీ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు గురువారం కొత్తచెరువు తాసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏ ల దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వీఆర్ఏ ఉద్యోగుల పే స్కేల్ అమలు చేయాలి, విధి నిర్వహణలో మరణించిన వీఆర్‌ఏల కుటుంబాలలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలన్నారు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం అధ్యక్షులు పెద్దన్న, తలారి చెన్నయ్య, ఎట్టి నరసింహులు, తలారి అక్కులప్ప , తదితరులు పాల్గొన్నారు

## నాయనపల్లి లో నిర్వహించిన "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం

**తాడిమర్రి సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)**



మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ హరిత

మండల పరిధిలోని నాయన పల్లి గ్రామంలో గురువారం "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ హరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలకు క్యాన్సర్, హిమోగ్లోబిన్, బిపి, షుగర్‌తోపాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపథకాన్ని అక్టోబర్ 2వతేదీవరకు నిర్వహించనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ధరణి బాయ్, ఏఎన్ఎం రేణుక, మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులు కళ్ళకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి-డాక్టర్ ఉరుకుంద

**తాడిమర్రి సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)**



విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఉరుకుందప్ప

మండల పరిధిలోని దాడితోట, కునుకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొమ్మిది మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమైనట్లు గుర్తించారు. వీరికి త్వరలో అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉరుకుందప్ప మాట్లాడుతూ విద్యార్థులు కంటి చూపు విషయంలో తగిన తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ రామకుమార్ ఎంపిహెచ్ఎలు జానకిరామ్, హర్షవర్ధన్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**- సిపిఎం నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**సోమందేపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన విలేక రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బుక్కపట్నం మండలంలో రెండు రోజుల క్రితం గ్రామైక్య మహిళా సంఘాలకు సంబంధించి ఎనిమిది లక్షల రూపాయలు అవినీతి జరిగిందని సంఘం సభ్యులు సిపిఎం పార్టీ దృష్టికి తెచ్చారు వీటిపై విచారించే బాధ్యతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు ఈ ఎస్ వెంకటేష్ మండలంలోని ఐకెపి వెలుగు కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. శ్రీ సంతోష్ మహిళా గ్రామైక్య సంఘం మాజీ లీడర్ కోమల, సిసి రవి, బుక్ కీపర్ మరియు వారి బంధువులు కలిసి సిపిఎం నాయకులపై భౌతిక దాడులకు పాల్పడడం విడ్డూరంగా ఉంది. సమస్య పరిష్కారం చేయకుండా దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసం జరిగిన సంఘటనపై ప్రభుత్వ ఉన్నత అధికారులు మరియు పోలీసు వారికి ఫిర్యాదు చేసి రెండు రోజులు అవుతున్న చర్యలు తీసుకోకపోవడం చూస్తే దాడులను ప్రోత్సహించడమే అని విమర్శించారు. ప్రభుత్వఅధికారులు జవాబు దారితనాన్ని మరిచి వీధి రౌడీల్ల ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు దాడులకు పాల్పడిన వారిని అరెస్టుచేసి శాఖాపరమైన చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సోమవారం రోజు మరింత తీవ్రమైన నిరసనను చేపడతామని పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్ వెంకటేశులు, కొండా వెంకటేశులు కల్లు రామకృష్ణప్ప, మాబు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ కంబాలప్పగారిరవి , కెవిపిఎస్ మండల నాయకులు గోవిందప్ప చేనేత కార్మిక సంఘం మండల నాయకులు జింకా నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే అపరాధ రుసుం కట్టాల్సిందే

**సోమందేపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



వాహనదారులకు సూచనలు తెలియజేస్తున్న ఎస్సైరమేష్ బాబు

ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని,నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు తప్పవు అన్నారు సోమందేపల్లి రమేష్ బాబు, మండలకేంద్రంలోని హంపయ్య పెట్రోల్ బంక్ ఎదురుగా గురువారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు,ఈ సందర్భంగా పలు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు,అతి వేగంగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయని,అలా ఏదైనా జరిగితే మీరు ఆసుపత్రులలో,మీ కుటుంబాలు రోడ్డున పడతాయి అని,ప్రతి వాహనదారుడు హెల్మెట్ క్షచితంగా వాడాలని,ప్రతి వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్,వాహనాల రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు,సరైన రికార్డులు,హెల్మెట్లు లేని పలు వాహనదారులకు అపరాధ రుసుము విధించారు.

## చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్**



వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

**అమరాపురం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్ర వైకాపా అధినేత. మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నేడు శుక్రవారం విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో పెనుకొండకు నాయకులు కార్యకర్తలు తరలిరావాలని రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్ తెలిపారు.చలో మెడికల్ కాలేజ్‌కి పేరుతో పెనుకొండ లో ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గర శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్ళి, వాస్తవ పరిస్థితులను మీడియా మిత్రుల ద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను చేస్తున్నందున ప్రజలకు వివరించే కార్యక్రమం జరుగునని కావున వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నేడు ఉదయం 10 గంటలకు పెనుకొండ లో మడకశిర రోడ్డు నందు గల మెడికల్ కాలేజ్ దగ్గరకు రావలసిందిగా ఆయన కోరారు.

## ఉచిత న్యాయ సేవా సదస్సు

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

టింబక్టు కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మండల సమైక్య ఆధ్వర్యంలో ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలు, అనసూయమ్మ, ప్రధాన కార్య నిర్వహణ అధికారి, కవిత, ఆధ్వర్యంలో, మండల పరిధిలోని పులేటిపల్లి గ్రామంలో, గురువారం, ఆదిశక్తి సొసైటీ, ఉచిత న్యాయ సేవా సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహిళా చట్టాలపై అవగాహన, బాల్య వివాహాలపై, గృహహింస చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించామన్నారు అలాగే సొసైటీ సిబ్బంది, బాల్య వివాహాలపై ఒక నాటక రూపంలో ప్రదర్శించి మహిళలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మహాశక్తి పాలకవర్గం సభ్యులు, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## ఛలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్" నిరసన,కార్యక్రమానికి తరలి రండి

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



మండల కన్వీనర్ డోలా రామచంద్ర రెడ్డి

వైఎస్ఆర్సిపి యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈనెల 19న పెనుకొండలో నిర్వహిస్తున్న ఛలో మెడికల్ కాలేజ్". నిరసన కార్యక్రమానికి మండల ప్రజలు తరలి రావాలని, వైఎస్ఆర్సిపి, చెన్నేకొత్తపల్లి, మండల కన్వీనర్ డోలా రామచంద్ర రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాప్తాడు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా సెప్టెంబర్ 19వ తేదీ శుక్రవారం యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే "ఛలో పెనుకొండ మెడికల్ కాలేజ్" పేరుతో ఉమ్మడి జిల్లాలోని పెనుకొండలో మెడికల్ కాలేజ్ దగ్గర నిరసనకార్యక్రమం ఉంటుందన్నారు. సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లి వాస్తవ పరిస్థితులు మీడియా ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి చెన్నేకొత్తపల్లి మండల ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, యువతీ, యువకులు, యువజన, విద్యార్థి, విభాగాల అధ్యక్షులు, గ్రామల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మాజీ మంత్రి పల్లె జన్మదిన వేడుకలు

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

మాజీ మంత్రి టిడిపి నియోజకవర్గం ఇన్చార్జ్ పల్లె రఘునాథ రెడ్డి జన్మదిన వేడుకలు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘనంగా జరిగాయి. గురువారం పల్లె జన్మదిన వేడుకల సందర్భంగా టిడిపి పార్టీ కార్యాలయంలో అభిమానులు కూటమి నాయకులు పుష్పగుచ్చాలు, పూలమాలలు, శాలువాలతో పల్లెను అభినందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు. పుట్టపర్తిలో యువ నాయకులు రామ్ లక్ష్మణుల ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ సర్కిల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి అభిమానులందరికీ పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు కొత్తపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పల్లెను ఘనంగా సత్కరించారు. పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు తరలిరాగా అక్కడ సందడిగా మారింది.

## సమస్యలు తీర్చాలంటూ వీఆర్ఏ లు ధర్నా

**కనేకల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

గ్రామ వీఆర్ఏలకు కనీస వేతనం 21 వేలుగా నిర్ధారించాలని డిమాండ్ చేస్తూ కనేకల్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం రోజున వీఆర్ఏలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను అధికారులకు తెలియజేస్తూ గట్టిగా నినాదాలు చేశారు.మేము రోజూ గ్రామాల్లో కష్టపడి పనిచేస్తున్నప్పటికీ మా జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని. ఇలాంటి జీతాలతో జీవనం సాగించడం అసాధ్యంగా ఉందని. ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 21 వేలుగా పెంచి, మా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి అని డిమాండ్ చేశారు.అలాగే వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిని ప్రమోషన్ ఆధారంగా వీఆర్వోలుగా నియమించాలని, గ్రామాల్లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్, అటెండర్ పోస్టులను వీఆర్ఏలతోనే భర్తీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో తమకు న్యాయం చేయాలని, స్పష్టమైన హామీ రాకపోతే తమ ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ధర్నా ప్రాంగణంలో వీఆర్ఏలు నినాదాలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు, సంఘాల ప్రతినిధులు కూడా వీఆర్ఏలకు సంఘీభావం ప్రకటించారు.



ధర్నా నిర్వహిస్తున్న విఆర్‌ఏలు

## అనారోగ్యంతో మోపిడి ఎంపీటీసీ భర్త మృతి

**-నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు**





అనారోగ్యంతో మృతి చెందిన మోపిడి ఎంపీటీసీ భర్త తలారి సుధాకర్ (ఫైల్‌ఫోటో), తలారి సుధాకర్ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోపిడి గ్రామ ఎంపీటీసీ తలారి సుంకమ్మ భర్త వైఎస్సార్‌సీపీ నాయకుడు తలారి సుధాకర్ (47) అనారోగ్యంతో గురువారం మరణించారు. కర్నూల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఉదయం తుదిశ్వాస విడవగా ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామం మోపిడికు తీసుకొచ్చారు. విషయం తెలియగానే మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఫోన్ చేసి మోపిడి ఎంపీటీసీ తలారి సుంకమ్మ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంపీపీ ఎం.నరసింహులు ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. వైఎస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, వైఎస్సార్‌సీపీకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, మోపిడి, ఆమిద్యాల గ్రామాల సర్పంచులు సిద్దప్ప, శ్రీరాములు, రైతు సంఘం జిల్లా నాయకులు దయ్యాల నాగరాజు సుధాకర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి ఎంపీటీసీ తలారి సుంకమ్మను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు రామకృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించాలి..!

**-ప్రైవేటీకరణకు నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో '19న ఛలో మెడికల్ కాలేజ్' -ఉరవకొండలో పోస్టర్లు విడుదల చేసిన విద్యార్థి, యువజన విభాగం నాయకులు**



19న జరిగే మెడికల్ కళాశాలవద్ద నిరసన పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాల నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాన్ని ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆమిద్యాల రాజేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు సాకే పురుషోత్తం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేద కుటుంబాల విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసేలా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసిన వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పేరిట ప్రైవేటీకరించడానికి నిరసనగా ఈనెల 19న వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థి, యువజనులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలునిచ్చారు. గురువారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారు ఛలో మెడికల్ కాలేజ్ పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వరకు నిరసన ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. అందులో 5 కాలేజీలను పూర్తిచేసి తరగతులు ప్రారంభించడంతో 750 ఎంబీబీఎస్ సీట్లు కొత్తగా రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చాయన్నారు. మిగతా వాటి పూర్తి కోసం కేవలం 4వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తి అయ్యే పరిస్థితి ఉన్నా కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించకుండా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు సిద్ధమైందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 19న ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు వెలిగొండ దేవా, అనీల్, వినోద్, మహేష్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా నెల రోజుల పాటు...పోషణ మాసోత్సవాలు

**- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి**



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్

**గోరంట్ల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు జరిగే పోషణ మాసోత్సవాల సందర్భంగా సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఒ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని గోరంట్ల-2, గోరంట్ల-5, చౌడేశ్వరికాలనీ అంగన్‌వాడి కేంద్రాల్లో గురువారం జరిగిన పోషణ మాసోత్సవాల కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు థీమ్ ఊబకాయం పిల్లల వయస్సుకు, ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువగా వుండడాన్ని పిల్లల్లో ఊబకాయం అంటారని, పిల్లల్లో ఊబకాయం రావడానికి కారణాలు ఎక్కువగా జంక్ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్, స్వీట్స్ తినడం, శారీరక శ్రమ లేకపోవడం పిల్లలు ఆటలకు బదులు మొబైల్ ఫోన్, టివి, వీడియో గేమ్స్ ఎక్కువగా చూడడం , బాల్యంలో వచ్చే ఊబకాయాన్ని నివారించడానికి చిట్కాలు పిల్లలకు ఆహార అలవాట్లు మార్చాలని, పండ్లు, కూరగాయలు తీసుకోవాలని, తక్కువ ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్ తగ్గించాలని, అలాగే ఆహారంలో చక్కెర, నూనె వినియోగం తగ్గించాలని, ప్రతిరోజు వ్యాయామం (శారీరక శ్రమ చేయించాలి, అవుట్ డోర్ గేమ్స్ స్కిప్పింగ్, సైక్లింగ్) చేయించాలని, పిల్లలు తినేటప్పుడు టివి, మొబైల్ ఫోన్ గేమ్స్ చూసేది తగ్గించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే అంగన్‌వాడి కార్యకర్తలకు కొన్ని సూచనలు చేశారు. బిఎంఐ స్క్రీనింగ్ అనగా బాడి మస్ ఇండెక్స్ పిల్లల యొక్క ఎదుగుదల కొలవడం, ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో ఈరోజు చేయవలసిన యాక్టివిటీ పిల్లల వయస్సుకు ఎత్తు, బరువు సరిగా వున్నాయా లేదా కొలత వేసి చెక్ చేయడం, అంగన్‌వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు అండర్ వెయిట్, నార్మల్, ఓవర్ వెయిట్, ఒబెసి ఉబకాయంలో వున్నారో రిజిస్టర్‌లో నోట్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు నిర్మల, నాగమణి, అయేషాబాను, తల్లులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 18-09-2025 PM 10:56 Page 1



## మహిళా సంఘాలకు మెరుగైన సేవలు అందించండి - జడ్పిటిసి ఉమేష్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

**అగళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

అగళి డిఆర్‌డిఎ వెలుగు కార్యాలయంలో మండలంలోని ఆనిమేటర్లకు బయోమెట్రిక్ డివైజ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులకు బయోమెట్రిక్ అవసరం ఉన్నందున రుణాలు తీసుకోవడానికి, ఇవ్వడానికి సంఘ సభ్యుల వేలి ముద్రలు అవసరం ఉన్నందున ప్రభుత్వం డివైజ్‌లను ఆనిమేటర్లకు అందజేస్తోందని, వీటిని ఉపయోగించి మహిళా సంఘాల సభ్యులకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, నాయకులు శివకుమార్, రాజ్‌గోపాల్, ఏపిఎం సురేష్, సిసిలు, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

## ఆమిద్యాలలో 'స్వస్త్ నారి-సశక్త్ పరివార్' వైద్య శిబిరం

**-71 మంది మహిళలకు వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**



ఆమిద్యాల ఆరోగ్య ఉప కేంద్రంలో జరిగిన వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ

**ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీ పరిధిలోగల ఆమిద్యాల ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని ఆధ్వర్యంలో స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్ వెద్య శిబిరం జరిగింది. వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర ్భంగా వైద్య బృందం 71 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. వైద్య శిబిరం సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేయగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, సీహెచ్‌వో/ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, భారతి, నాగసురేఖ, రూప, హిమబిందు, ఏఎన్ఎంలు భవ్యరూప, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం

**-ప్రతిజ్ఞ చేయించిన స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్**



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, పిల్లల దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని మల్లేశ్వరస్వామి ఆలయం వద్దగల అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో గురువారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ లబ్దిదారులు, ప్రజలు పాల్గొని శ్రమదానం చేశారు. చెత్తా చెదారాన్ని, ముళ్ల చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం.జయప్రకాష్‌గౌడ్ మహిళలు, ప్రజలు, పిల్లలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి, కార్యకర్తలు ధనలక్ష్మి, రేణుక, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## 22న జరిగే 'ఛలో అసెంబ్లీ' ర్యాలీను జయప్రదం చేయండి

**-కరపత్రాల విడుదలలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి**



కరపత్రాలను విడుదల చేస్తున్న ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

నూతన కౌలు చట్టం తీసుకురావాలని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20వేల రూపాయలు వెంటనే కౌలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కోరుతూ ఈనెల 22న సోమవారం జరిగే 'ఛలో అసెంబ్లీ' ర్యాలీలో కౌలు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్ పిలుపునిచ్చారు. విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామంలో గురువారం కౌలు రైతులతో కలిసి వారు ఛలో అసెంబ్లీ కరపత్రాలను విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ముసాయిదా చట్టాన్ని ప్రవేశపెట్టి చర్చించి ఆమోదించి కొత్త చట్ట్ం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు దుర్గప్ప, విజయరామాంజినేయులు, సుంకన్న, రామాంజిని, నారాయణస్వామి, సూరి, సుంకన్న, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.ఏ ల సమ్మెకు కార్యాచరణ సిద్ధం

**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏల సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ పెద్దన్న , గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వారి ముఖ్య సమస్యలైనా పే స్కేల్ అమలు, అర్హులకు ప్రమోషన్స్, కారుణ్య నియామకాలు పరిష్కారానికి పోరాట కార్యక్రమాల కార్యాచరణను నిర్ణయించింది. ఇందులో భాగంగా 18 19 తేదీలలో ఎమ్మార్వో కార్యాలయాల వద్ద, 20న ఆర్డీవో ఆఫీసుల వద్ద, 22న కలెక్టరేట్ వద్ద ధర్నాను నిర్వహించనున్నారు. అప్పటికి కూడా వారి సమస్యల పరిష్కారానికి సరైన హామీ లభించకపోతే చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న లేపాక్షి ఆలయం



లేపాక్షి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

**లేపాక్షి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

శిల్పకళారామంగా ప్రసిద్ధి పొందిన లేపాక్షి శ్రీవీరభద్రాలయం శరన్నవరాత్రి ఉత్స వాలకు ముస్తాబవుతోంది. ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 11 రోజులపాటు శరన్నవరాత్రి ఉత్స వాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఆలయం శుద్ధి ప్రారంభమైంది. ఆలయాన్ని పూర్తిగా శుభ్రం చేయడం ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ వీరభద్రస్వామి, దుర్గాదేవి గర్భాలయాలను తోటి అర్చకులతో శుభ్రం చేయించారు. పలువురు ఆలయాన్ని శుభ్రం చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. గత ఏడాది కంటే ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్స వాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రామానందన్ తెలిపారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో లోపాలపై దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్



వినతిపత్రం అందచేస్తున్న దస్తావేజు లేఖర్లు

**చిలమత్తూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

చిలమత్తూరు రిజిస్ట్రేషన్ శాఖలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలపై చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అసిస్టెంట్లు పెన్ డౌన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19,20 తేదీల్లో పెన్‌డౌన్ చేపట్టనున్నట్లు గురువారం డాక్యుమెంట్ రైటర్లు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ ఆధార్, మొబైల్ ఓటిపిలు సరిగా రాకపోవడం వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్లు జాప్యం అవుతున్నాయన్నారు. ఓటిపిలు ఆలస్యంగా రావడం, కస్టమర్లు వాటిని ఇతరులకు చెప్పేందుకు భయపడటం వల్ల ప్రజలు, రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, లేఖరులు సమయాన్ని వృధా చేసుకోవాల్సి వస్తోందని వాపోయారు. అంతేకాక, కార్డు ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్‌లోని లోపాల కారణంగా స్టాంపుల సీరియల్ నెంబర్ల ఎంట్రీ కష్టతరం అవుతోందని, ఎంట్రీలో చిన్న తప్పిదాలకూ ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో కొత్త స్టాంపులు కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు. అలాగే వృద్ధులకు బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్లు, ఐరిస్ గుర్తింపు పనిచేయక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఒకే సర్వే నెంబరులోని భూమిని ఇద్దరికి లేదా అంతకంటే ఎక్కువ మందికి ఒకేసారి రిజిస్ట్రేషన్ చేయలేకపోవడం పెద్ద సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ అటెండెన్స్ వ్యవస్థ కారణంగా కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే రిజిస్ట్రేషన్ పనులు మరింత ఆలస్యం అవుతాయని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యల పరిష్కారానికి కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని దస్తావేజు లేఖరులు పేర్కొన్నారు.

## దారుల నిండా ఆవుల మంద.!!

**-ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం**

**-ప్రకటనలకే పరిమితమైన కమీషనర్**

**-అసహనం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు**



ఉదయం 6 గంటలకే ప్రధాన రోడ్డులో పడుకున్న ఆవుల మంద

**గుంతకల్లు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

"బహిరంగ ప్రదేశాల్లో ఆవులను వదిలితే గోశాలకు తరలిస్తాం" మున్సి పల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్ జూలై 28న పత్రికలకు విడుదల చేసిన ప్రకటన. కమీషనర్ చెప్పి దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉత్తుత్తి ప్రకటనలకే అధికారులు పరిమితమవుతున్నారే తప్పా చేసిందేమి లేదంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఇరుకు రోడ్లతో ప్రజలు ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నారు. దీనికి తోడు ఆవులు మందలు మందలుగా ప్రధాన రోడ్లలో తిరుగుతూ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. ఉదయం 6 గంటల నుండే రోడ్లపై పడుకుంటూ మల, మూత్ర విసర్జన చేస్తుండడంతో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడం లేదు. అంతేకాకుండా ఆవులు పరిగెత్తుకుంటూ వెళ్లడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు ప్రమాదాలు జరిగిన ఘటనలు లేకపోలేదు. గత కొన్ని రోజుల క్రితం మార్కెట్ ప్రాంతంలో రెండు ఆవులు పోట్లాడుకుంటూ వచ్చి మహిళను తీవ్రంగా గాయపరిచాయి. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదంటూ ప్రజలు వాపోతున్నారు. గతంలో పనిచేసినా ఏ కమీషనర్ కూడా ప్రజా సమస్యలను ఇంత నిర్లక్ష్యం చేయలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**వివరణ :** ఈ విషయంపై మున్సి పల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌ను ప్రభాతవార్త వివరణ కోరడానికి ఫోన్లో ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## ఆర్టీసి ఎండిని కలిసిన గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావును ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుంతకల్లు ఆర్టీసి బస్టాండ్, డిపోను పర్యవేక్షించడానికి ఎండి ద్వారకా తిరుమలరావు ఆర్టీసి రీజినల్ చైర్మన్ నాగరాజుతో కలిసి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా గుంతకల్లు బస్టాండ్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అలాగే గుత్తి ఆర్టీసి బస్టాండ్ అభివృద్ధికి 4 కోట్లు కేటాయించినందుకు ఈ సందర్భంగా నారాయణస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఎండిని కలిసిన వారిలో మండల అధ్యక్షుడు రామన్నచౌదరి, నాయకులు తలారి మస్తానప్ప, న్యాయవాదులు బిఎస్ కృష్ణారెడ్డి, హేమాద్రి, తదితరులు వున్నారు.



ఆర్టీసి డిపో వద్ద ప్లాంటేషన్ ను పరిశీలిస్తున్న దృశ్యం

## గుత్తిలో మున్సిపల్ కార్మికుల నిరసన



మున్సిపల్ కార్మికులు నిరసన తెలుపుతున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక మున్సి పల్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు వర్తింపచేయాలని, కారుణ్య నియామకాలు అమలు చేయాలని, బకాయిలు ఉన్న డిఏలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సి పల్ కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సూర్యనారాయణ, కార్యదర్శి రామాంజనేయులు, మహేష్, సుంకన్న, రంగన్న, నాగేంద్ర, ఆంజనేయులు, రాజా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానాలను శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది



స్మశానాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి, గుత్తి ఆర్ఎస్, చెట్నేపల్లి తదితర ప్రాంతాల్లో వున్న హిందూ స్మశానవాటికలను గురువారం మున్సి పల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆధ్వర్యంలో మున్సి పల్ కార్మికులు శుభ్రపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలయ అమావాస్య (పెద్దలపండుగ)ను పురస్కరించుకొని ప్రజలు తమ పెద్దల సమాధుల వద్ద పిండ ప్రదానం కార్యక్రమాలను చేసుకోవడానికి అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ మేరకు కంపచెట్లు తొలగించి శుభ్రపరిచారు.

## అంగన్‌వాడీ, పాఠశాలలకు తనిఖీ చేసిన ఆర్డిఓ



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డిఓ మహేష్

**రామగిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని ఆర్ కొత్తపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలలను ధర్మవరం ఆర్డిఓ మహేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాలలో పిల్లల హాజరు, అందిస్తున్న ఆహారం, పరిశుభ్రత, బోధన నాణ్యతపై సూచనలు చేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ననకోట గ్రామంలో స్వామిత్వ సర్వేను పరిశీలించి సమయానికి నాణ్యతతో పారదర్శకంగా నిర్వహించి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలని సూచించారు. అలాగే పీజీఆర్ఎస్ కింద వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నిర్ణీత కాలంలో పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తహశీల్దారును ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దారు రవికుమార్, ఆర్ఐ పురుషోత్తం సిబ్బంది పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువులు, పురుగులమందులను సిఫారసు మేరకే వాడాలి



పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**రామగిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పంటలకు రసాయనిక ఎరువులు, పురుగుల మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ సంస్థ ఎవల్యేటర్ వెంకటేష్, ఏఓ కవితలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కుంటిమద్ది గ్రామంలో ఉత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతుల కోసం నవ్యనేలమ్మ ద్వారా నమోదు చేసుకున్న రైతుల పొలాలను రికార్డులను పరిశీలించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ ప్రాముఖ్యతను తెలియజేశారు. పురుగుల మందుల అవశేషాల నిమిత్తం విత్తన నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కవిత, క్యూఎంఎస్ మేనేజర్ ద్రాక్షయని, ఏఈఓలు షరీఫ్, రియాజ్, విఏఏ మారుతి, ఎంపిఈఓ అలివేళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్, జీపీఎఫ్ వెంటనే అమలు చేయాలి

**-నిరసన కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**



విద్యుత్‌శాఖ ఏడీ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఈపీఎఫ్, జీపీఎఫ్ వెంటనే అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రెండు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక విద్యుత్ ఏడీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కొత్త సర్వీస్ రూల్స్ వెంటనే నిలిపివేయాలని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేడ్-2 జేఎల్ఎంలకు వెంటనే పదోన్నతులు కల్పించాలని, పెండింగ్‌లోవున్న నాలుగు డీఏలు విడుదల చేయాలని, అన్ లిమిటెడ్ మెడికల్ పాలసీ అమలు చేయాలని, ఖాళీలను వెంటనే భర్తీచేసి పనిభారాన్ని తగ్గించాలని, కన్వర్షన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ మండల ఏఈ గురుమూర్తి, సీనియర్ సహాయకులు శ్రీనివాసులు, ఎల్ఐ నబీరసూల్, సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులు ఫుల్ సిబ్బంది నిల్ పిహెచ్‌సిను సిహెచ్‌సిగా మార్చాలంటున్న ప్రజలు




గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**గుడిబండ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

నిత్యం వందలాది మంది ప్రజలు వివిధ రకాల రోగాలతో చికిత్స కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు.కాని ప్రజలకు అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులకు సరైన చికిత్స ను వైద్యసిబ్బంది అందించలేకపోతున్నారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజల పాలిట వరంగా గుడిబండ పి హెచ్ సి ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉంది. మహిళలకు సాధారణ ప్రసవాలు నిర్వహించడంలో గుడిబండ పిహెచ్ సి సిబ్బంది సేవలు అమోఘమనే చెప్పాలి.చిన్న చిన్న సమస్యలకే ఆపరేషన్లు నిర్వహిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమైనంత వరకూ సాధారణ ప్రసవాలు చేయడంలో గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరుంది. గుడిబండ మండలం నుంచే కాకుండా అమరాపురం,రొళ్ళ మండాలాల ప్రజలు గుడిబండ పిహెచ్సి ని ఆశ్రయిస్తున్నారు. కానీ ప్రతి నిత్యం వందలాది మంది ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రి కి వస్తున్నా సిబ్బంది కొరతతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న పి హెచ్ సి ను సిహెచ్ సి గా మారిస్తే అవసరమైన వైద్య సిబ్బంది తో పాటు సౌకర్యాలు కూడా అందుబాటులోకి వస్తాయి.అలాగే మండలంలోని కొంకల్లు,ఎస్ రాయపురం, పూజారి పల్లి,ఎస్ఎస్ గుండ్లు గ్రామాలను గుండుమల పిహెచ్ సి లో కలిపినా సరైన రవాణా సౌకర్యాలు లేక ఈ గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం గుడిబండ ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు. దీంతో ఆరోగ్య సిబ్బంది పై ఒత్తిడి పెరుగుతోంది. గుడిబండ పిహెచ్ సి ను అప్ గ్రేడ్ చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని కావున ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని పిహెచ్సి ను సిహెచ్ సి గా నవీకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కంబదూరులో పేకాట రాయుళ్ళు అరెస్ట్



అరెస్ట్ చేసిన పేకాటరాయుళ్లు ను మీడియాకు చెబుతున్న పోలీసులు

**కంబదూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

కంబదూరు మండలం లోని గొల్లపల్లి గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పేకాటరాయుళ్ళను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. వీరి వద్ద నుండి 8 ద్విచక్ర వాహనాలను , రూ. 15,500 నగదు ను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశామని ఆయన చెప్పారు . రాబడిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేశామని ఏస్ ఐ తెలియజేశారు. అరెస్ట్ చేసిన పేకాట రాయుళ్లను రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టు కు తరలించామని వెల్లడించారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్ఐ లోకేష్ హెచ్చరించారు.

## పిల్లల ఉన్నతికి తోడ్పడేదే బాలవికాస్ విద్య





గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేస్తున్న ఆర్జే రత్నాకర్, సత్యసాయి పై ప్రత్యేక గీతల ఆలపిస్తున్న బాలవికాస్ విద్యార్థులు.

**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

నేటి సమాజంలో పిల్లలు ఉన్నత స్థాయికి చేరడానికి సామాజిక విద్యతోపాటు, బాల వికాస్ విద్య ఎంతో అవసరమని మలేషియా సత్యసాయి సేవా సంస్థల ఉప అధ్యక్షురాలు అనసూయ ఎస్ నాచిముత్తు పేర్కొన్నారు. మలేషియా భక్తుల నిర్వహిస్తున్న రెండు రోజుల పర్తియాత్రలో భాగంగా గురువారం ప్రశాంతి నిలయంలో బాలవికాస్ విద్యార్థులకు బాల వికాస్ గ్రాడ్యుయేట్ పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు తమ వ్యక్తిగత జీవితంలో ఉన్నత స్థాయికి చేరడానికి సత్యసాయి ప్రవేశపెట్టిన బాలవికాస్ విద్యా విధానం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ బాలవికాస్ విద్యనం అందుకున్న వారు జీవితంలో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. అనంతరం వారి సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా బాలవికాస్ విద్యార్థుల చేత మలేషియా సాంప్రదాయమైన పాటలను బృందంగా చేరి ఆలపించారు. మలేషియా సాంప్రదాయ దుస్తులను ధరించి యువకులు తాళయుక్తమైన చప్పట్లతో ప్రశాంతి నిలయం మారుమ్రోగింది. అనంతరం బాలవికాస్ పిల్లలకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ హాజరత్నాకర్ బాలవిక్ పట్టాలను మలేషియా బాల వికాస్ పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మలేషియా సాయి భక్తులతో పాటు, విద్యార్థులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ మండల శాఖ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక.

**మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఏం. చంద్రశేఖర్, ఎస్. మహమ్మద్ రఫీ.**



ఏపీటీఎఫ్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ.

**కనగానపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని మామిళ్ళపల్లి గ్రామం గురువారం ఏపీ టి ఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గంను పూర్వ ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి, గోళ్ళ. ఆంజనేయులు అధ్యక్షుడు నాగేంద్ర ల అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏ పి టి ఎఫ్ నూతన మండల అధ్యక్షుడు గా మామిళ్ళపల్లి ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడు ఎం. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా తగర కుంట ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడు ఎస్. మహమ్మద్ రఫీ లను రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనంకి అశోక్ కుమార్, రాష్ట్ర నాయకులు బి. కె. ముత్యాలప్ప, ఎన్నికల అధికారి సానే రవీందర్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని అలాగే సిపిఎస్, బుక్ లెట్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల నాయకులు సాంబ శివారెడ్డి, మహీంద్రా రెడ్డి, రామకృష్ణ, రాజశేఖర్, బాబ్జాన్, రామకృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

